
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 8 జనవరి 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# అవినీతి కంపు.. ప్రభుత్వానికి తలవంపు..!!

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో పాతుకుపోయిన అవినీతి నిర్మూలించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో చిన్న పని కి వెళ్ళినా చేతులు తడపందే పనులు కావడం లేదు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల అండదండలను చూసుకొని దిగువ స్థాయి సిబ్బంది నుంచి ఆ శాఖ ఉన్నతాధికారుల వరకు జలగల్లా మారి రక్తాన్ని పిలుస్తున్నారు. జిల్లాలు మారిన అన్ని శాఖల్లో లో అవినీతి పాతదే. ప్రతి పనికీ కమీషన్లే. కొత్త పాలనా యంత్రాంగంలో కూడా అవినీతి యథేచ్ఛగా సాగుతోంది.అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఇదే తీరు నడుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు వస్తేనే ఏసీబీ స్పందిస్తోందని, లేకపోతే పట్టించుకోవడం లేదనే వాదన కూడా ఉంది. ఈ అవినీతికి అంతేమైనా ఉందా? అనే చర్చ సాగుతోంది...

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




**జిల్లాలో పెట్రేగిపోతున్న లంచావతారాలు**

- ప్రతి శాఖలో అవినీతి. కంపు
- ఫిర్యాదు చేస్తేనే ఏసీబీ దాడులు
- కాసులిస్తే నే కరుణిస్తారా?
- మీరు మారరా?

ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తేనే ఏసీబీ అధికారులు దాడి చేసే పరిస్థితికి వచ్చారు. అనేక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు పెద్ద ఎత్తున లంచాలకు పాల్పడుతూ ఆ శాఖ ప్రతిష్టకు తీరని మచ్చ తెస్తున్నారు .ఎక్కడైనా ఏసీబీ అధికారుల వలకు చిక్కితే శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారు. దీనికి కారణం చట్టంలో ఉన్న లోపాలే. ఒక అధికారి ఎన్నిసార్లు ఏసీబీకి చిక్కనా ఆ ఉచ్చు నుంచి బయట పడ్డాక మళ్లీ అదే శాఖ లో పదోన్నతులు పొంది దర్జాగా కొనసాగుతున్నారు. దీంతో అవినీతి నిరోధక శాఖ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. గత పదేళ్ల నుంచి పరిశీలిస్తే ఏసీబీకి చిక్కిన ఎంత మంది అధికారులకు, సిబ్బందికి శిక్షణ పడ్డాయో వారికే తెలియాలి. ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ సిబ్బంది కేసు నుంచి బయటపడడానికి బాధితులతో సాక్షులతో, రాజీ పడుతున్నారు. దీనికి కొంతమంది ఉన్నతాధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కార్యాలయాల్లో పట్టాదారు పాసు పుస్తకాల కోసం కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు ఎంతో మంది ఉన్నారు. పైసలిస్తేనే పాస్ పుస్తకం ఇస్తామంటూ విఆర్ఓ మొదలు రెవెన్యూ అధికారి వరకు బేరాలు పెట్టి లంచాల కోసం చేతులు చాస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు ఫిర్యాదు చేసినా వారికి రెవెన్యూ కార్యాలయాల్లో కాకుండా వీఆర్వోలు అడ్డుపడుతున్నారు. జిల్లాలో వందలాదిమంది పాసుపుస్తకాల కు దరఖాస్తు చేసుకుని వాటి కోసం ఎదురు డబ్బులు ఇస్తే పాస్ పుస్తకం ఇస్తున్నారు లేదంటే రోజుల తరబడి వీఆర్వోలు, సిబ్బంది, రెవెన్యూ కార్యాలయం అధికారులు తమ చుట్టూ రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది తనిఖీ చేస్తే జువా వ్యాప్తంగా అనేక పాస్ పుస్తకాలు బయటపడతాయని కొంతమంది రైతు సంఘం నాయకులు చెబుతున్నారు.. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా తమకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని, మ్యూటేషన్ జరగడం లేదని రైతులు ఏసీబీ అధికారులకు గతంలోఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. ఇటీవల జిల్లాలోని గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి తో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువగా జరుగుతోందని, డాక్యుమెంటు రైటర్లు అధికారులకు ముడుపులు ముట్టచెప్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఏసీబీ అధికారులు దాడులు చేయాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా

ప్రజలు ఫిర్యాదు చేస్తేనే ఏసీబీ దాడులు చేస్తుందని, లేకపోతే అంతా సవ్యంగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు భావిస్తున్నారని అనుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లినపుడు అ?ధికారుల తీరుతో విసుగు చెందిన వారు ఫిర్యాదు చేస్తేనే ఏసీబీలో కదలిక వస్తోం ది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న చిన్నాచితక సిబ్బందిపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయి పెద్ద చేపల పై వల వేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి ప్రజలు ఎవరైనా అవినీతిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తేనే తప్ప సొంతగా దాడులు చేసిన సందర్భాలు లేవు. ఒకవేళ ఎవరైనా అవినీతి పై ఫిర్యాదు చేస్తే తే గోప్యంగా ఉంచాల్సిన ఏసీబీ కార్యాలయ సిబ్బంది ముందుగానే లీకులు ఇస్తున్నారని పలువురు చెబుతున్నారు.. అలాగని జిల్లాలో అవినీతి ఏమైనా తగ్గిందా? అంటే అదీ లేదు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎంత తీవ్రంగా ఉన్నదో ఫిర్యాదులే చెబు తున్నాయి.

**దాడులు చేస్తేనే..**

మండలానికో ఏసీబీ పోలీసు

**మిగతా 3వ పేజీలో**

## కొలనుకొండలో అమానుషం

**డ్రైనేజి కాలువలో మగ శిశువు మృతదేహం**





**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తల్లి పొత్తిళ్లలో నిద్రించాల్సిన ఆ మగ శిశువు మురుగు కాలువ పాలయ్యాడు. ఏ తల్లికి భారమయ్యాడో తెలియదు గానీ కళ్లు కూడా పూర్తిగా తెరవకుండానే అందరికీ దూరమయ్యాడు. వివరాల్లోకి వెళితే... మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కొలనకొండ గంగానమ్మ గుడి వద్ద డ్రైనేజీ కాలువలో మంగళవారం మగ శిశువు మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని చూసిన స్థానికులు బయటకు తీసి రెవెన్యూ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న తాడేపల్లి పోలీసులు మగ శిశువు మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష్యాన్ని సాధించిన తర్వాత వచ్చే కిక్కే వేరు

- గుంటూరు ఎస్పీ ఎస్ సతీష్ కుమార్
- మన ప్రవర్తనే మనల్ని నిర్ణయిస్తుంది : ఇండియన్ యాక్టర్ సంపూర్ణేష్ బాబు
- ఘనంగా ముగిసిన విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యార్థులు ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించిన తర్వాత వచ్చే కిక్కు, అనుభూతిని మాటల్లో వర్ణించలేమని గుంటూరు ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఐపీఎస్ అన్నారు. స్థానిక గుంటూరు నగరం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు%-%2025' ఘనంగా ముగించారు. చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నప్పుడే భవిష్యత్ గురించి ప్లాన్ చేసుకోవాలన్నారు. జీవితంలో మీకు నచ్చిన రంగాన్నే ఎంచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ డ్రగ్స్‌కు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని కోరారు. అదే విధంగా బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని హితవు పలికారు.

**మన ప్రవర్తనే మనల్ని నిర్ణయిస్తుంది : ఇండియన్ యాక్టర్ సంపూర్ణేష్ బాబు**

జీవితంలో మనం ఎదుటివారితో మాట్లాడే మాటతీరు,ప్రవర్తనే మన స్థాయిని నిర్ణయిస్తుందని ఇండియన్ యాక్టర్ సంపూర్ణేష్ బాబు అన్నారు. మనం ఇతరులకు ఇచ్చే సంస్కారమే మనల్ని జీవితంలో ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందన్నారు. విద్యార్థులందరూ కలలు కని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. జీవితంలో దేవుడు మనకు కష్ట సుఖాలతో పాటు అవకాశాలను కూడా ఇస్తారన్నారు. ఆ అవకాశాలను వినియోగించుకున్న ప్రతి ఒక్కరూ జీవితంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. జీవితంలో మనం ఎదగడానికి

**మిగతా 3వ పేజీలో**

## గుంటూరు పశ్చిమలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం 43వ డివిజన్ విద్యానగర్ 1/5వ లైన్ నందు రూ. 51.50 లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, గత ప్రభుత్వం శివారు కాలనీల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు గెలిచిన చోట్ల అభివృద్ధి పనులకు తిలోదకాలు దిద్దిందన్నారు. తమ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని ప్రజలందరితో ఇది "మంచి ప్రభుత్వం" అని పిలుచుకునే విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, జమ్ముల వీరాంజనేయులు,కొల్లి బాలకృష్ణ, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్,పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి 2 వేల మందికి స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయండి

**పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**



**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** మార్చి నాటికి జిల్లాలో కనీసం 2000 మందికి స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఈడీ మయూరి, ఎల్డీఎం రాంప్రసాద్ లతో జిల్లా కలెక్టర్ డీసీసీ సమావేశం నిర్వహించారు. 1000 మందికి పైగా బీసీలకు, మరో వెయ్యి మంది ఈబీసీ, అగ్రకులాలకు (కమ్మ, రెడ్డి, కాపు, బ్రాహ్మణ, ఆర్య వైశ్య, క్షత్రియ) చెందిన వారికి స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేయాలన్నారు. మూడు నెలల కాలంలో మొత్తం రూ.50 కోట్ల స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. రేషన్ కార్డు కలిగి, రుణాలు ఆశించిన వారితో రేపటి నుంచి జనవరి 16 వరకూ ఓబీఎంఎంఎస్ (ఆన్ లైన్ బెనిఫిషియరీ మానిటరింగ్ అండ్ మేనేజ్ మెంట్ సిస్టం) లో రిజిస్ట్రేషన్లు చేపట్టాలన్నారు.

## మండల పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మంగళవారం లింగగుంట్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలెక్టర్ అరుణ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఆయన పరిశీలించారు. బడికి దూరంగా ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

## అంధుల పాలిట ఆరాధ్య దైవం బ్రెయిలీ

**జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**

నరసరావుపేట, మేజర్ న్యూస్ : లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని 12 నుంచి 6 చుక్కలకి కుదించి అంధుల పాలిట ఆరాధ్య దైవంగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. జనవరి 4వ తేది నుండి లూయిస్ బ్రెయిలీ జన్మదిన వారోత్సవాలు సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు అధ్వర్యంలో లూథర్న్ బ్లైండ్ హై స్కూల్ లో లూయిస్ బ్రెయిలీకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ 1809 సంవత్సరం జనవరి 4 పారిస్కు తూర్పున ఇరవై మైళ్ల దూరంలో ఉన్నహెకూ ప్రేహ అనే చిన్న గ్రామంలో జన్మించారని, బ్రెయిలీ తల్లిదండ్రులు చేస్తున్న పనిలో నిమగ్నమై ఉండగా ఆ సమయంలో కత్తితో ఆడుతుండగా కత్తి యొక్క చివరి భాగంగా తన కంటికి తగలడం వల్ల చిన్న వయసులోనే తన చూపును కోల్పోవడం జరిగిందన్నారు. బ్రెయిలీ తన చూపు కోల్పోయిందని నిరాశ పడకుండా తోబుట్టువులతో కలసి పాఠశాలకు వెళ్లి చదువును కొనసాగించారని. అలాగే లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని 12 నుంచి 6 చుక్కలకి కుదించి అంధుల పాలిట ఆరాధ్య దైవంగా నిలిచారని, స్పర్శ కోడ్ వ్యవస్థను అభివృద్ధి చేయడం వలన ఈరోజు అంధులు ఉన్నతి స్థితిలో ఉండడానికి ముఖ్య కారణం అన్నారు. అనంతరం బ్రెయిలీ క్యాలెండర్ ఆవిష్కరించారు. విద్యార్థులు కి క్రికెట్ కిట్లు ల్యాప్‌టాప్‌లు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి, విద్యార్థులు,వివిధ విసిఎ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు హాజరైయారు.

# రాష్ట్ర ప్రజలందరికీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలి

## ధనుర్మాస వ్రత మహోత్సవంలో మంత్రి నారా లోకేష్





**మంగళగిరి, మేజర్ న్యూస్:** ధనుర్మాసం శ్రీ వెంకటేశ్వర స్వామి కి ఇష్టమైన మాసం. ఈ ధనుర్మాసం లో స్వామి వారిని పూజించుకున్నా, దర్శించుకున్నా అందరికీ మంచి జరుగుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి శ్రీశైలనగర్ లోని బాపూజీ విద్యాలయంలో శ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత మహోత్సవంలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇలాంటి నెలలో ధనుర్మాస వ్రతాలు చేసుకోవడం వలన అందరికీ మంచిది. ధనుర్మాసం లో దీక్షలు చేయడం వలన పుణ్యం వస్తుంది. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి రావడం నా అదృష్టం. ఈ రూపంలో స్వామి వారి ఆశీస్సులు నాకు కూడా దక్కాయి. ఇటువంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వలన యువత కు కూడా ఏ నెలలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలో అవగాహన పెరుగుతుంది. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన అందరూ సుఖసంతోషాలతో ఉంటాము. మంగళగిరి లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, కొండపైన ఉన్న పానకాల నరసింహ స్వామి, విజయకీలాద్రి క్షేత్రం ఇటువంటి ఆలయాలను ధనుర్మాసంలో దర్శించుకోవడం చాలా మంచిది. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన త్రిదండి చిన్న జీయర్ స్వామి కి ధన్యవాదాలు. కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ హెల్పర్లకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు



**గుంటూరు మేజర్ న్యూస్ :** అంగన్వాడీ హెల్పర్లకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని, 42 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. మంగళవారం దీక్షను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎండి చిట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల్లో మార్పు రానంత కాలం కార్మికుల జీవితాల్లో మార్పు రాదని అన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వకపోవడం వల్ల సెంటర్ నిర్వహణ లోపభోయిష్టంగా ఉంటుందని అన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధికారులు జిల్లాలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 18 నెలలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ పోస్టులు ఇవ్వకపోవడం అధికారుల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. చట్టబద్ధంగా ఇంటర్వ్యూలు నిర్వహించిన వారికి పోస్టు ఇవ్వకుండా కాలయాపన చేయడం చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు. ఇప్పటికీ జిల్లాలో పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దె బిల్లులు, ఈవెంట్స్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 42 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరంతరం పెరుగుతున్న ధరలతో కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా ఇబ్బందులు పెట్టడం విచారకరమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తే గ్రాట్యుటీ ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అమలుపరచాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. రెండో రోజు దీక్షలకు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏవి యన్ కుమారి అధ్యక్షత వహించారు. రోజు దీక్షకు మద్దట్టుగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు పద్మ, మహిళా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు జి రమణ,ఏ కళ్యాణి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు జి శేషగిరి సిఐటియు పొన్నూరు మండల కార్యదర్శి ఎన్ రమేష్ బాబు, తాడేపల్లి మండల కార్యదర్శి వేముల దుర్గారావు,సిపిఎం జిల్లా నాయకులు ఎన్ భావన్నారాయణ పాల్గొని మద్దతు తెలిపారు.

## ప్రభుత్వ సొమ్ము పక్క దారి.. అధికారుల ఇష్టారాజ్యం..

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పేద, బడుగు, బలహీన వర్గాల హాస్టల్స్ పిల్లల యొక్క నోటి దగ్గర ఆహార పదార్థాల పై అధికారుల అండదండలతో హాస్టల్ కమాటి ( వంట మనిషి ) అమ్ముకాలు. గ్రామస్తులు ఇదేమని ప్రశ్నిస్తే మా జీతాలు మాకు రావట్లేదు ఏం చేయమంటావు అంటూ వెటకార సమాధానాలు. అయినప్పటికీ పిల్లలు పస్తులు ఉండాల్సిందే. ఇదెక్కడి భాగోతం అనుకుంటున్నారా.. పల్నాడు. జిల్లా రొంపిచర్ల మండలం, విప్పర్ల శివారెడ్డి పాలెం గ్రామం మోడల్ స్కూల్ కాలేజీ హాస్టల్ మనిషి, వాచ్మెన్ ఇద్దరూ పై అధికారుల అండదండలతో హాస్టల్లో ఉండే నిత్యవసర సరుకులను పక్కదారి పడుతున్నాయని గ్రామస్తులు, పిల్లలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మోడల్ స్కూల్ కాలేజీ హాస్టల్‌లో జరుగుతున్నటువంటి అక్రమాలపై విచారణ జరిపించి, పిల్లల పోషక విలువలను కాపాడాలని గ్రామస్తులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పురుషుల డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు అర్హుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఇప్పటి వరకు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ సంఘాల ద్వారా ఎందరో మహిళలు స్వయంఉపాధి పొందుతూ కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉండటంతో పాటు సమాజానికి అవసరమైన అనేక రకాల వస్తువులు తయారు చేసి నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం పురుషులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి పొందేందుకు గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయనుంది. ఇందుకు ఇప్పటికే ఆయా రంగాల్లో పని చేస్తున్న వారిని గ్రూపులుగా చేసేందుకు ఆర్పీలు ఇంటింటికి వెళ్లి అర్హులను ఎంపిక చేస్తున్నారు.

## కసరత్తు చేస్తున్న మెప్మా అధికారులు

**అన్ని రంగాల వారు అర్హులే**

గ్రూపుల్లో సభ్యులుగా చేరేందుకు అన్ని రంగాల వారు అర్హులేనని అధికారులు చెబుతున్నారు. పారిశుధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, దివ్యాంగులు, జీగ్ వర్కర్స్ (జొమోటా, స్విగ్గి వంటి వాటిల్లో పని చేసేవారు), రవాణా కార్మికులు(రిక్షా, బల్లబండ్లు)లతో పాటు కేర్‌టేకర్, ఏసీ, వాషింగ్‌మిషన్, ఫ్రిజ్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, కార్పెంటర్లు, బ్యూటిషియన్స్ (సర్వీస్ ప్రొవైడర్స్)గా గుర్తించి వారిని సంఘాలుగా ఏర్పాటు చేస్తారు. వారు చేసే వృత్తిలో నైపుణ్యం పెంచేందుకు కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తారు. ఏసీ, వాషింగ్‌మిషన్, ఫ్రిజ్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, కార్పెంటర్లు, బ్యూటిషియన్స్ (సర్వీస్ ప్రొవైడర్స్) గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తారు. ఇందుకు ఆర్పీలు అర్హులను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేసి వారికి రుణాలు మంజూరు చేస్తారని అధికారులు చెబుతున్నారు.

**పురుషులకు స్వయం ఉపాధి లక్ష్యం**

పురుషులకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారు స్వయంఉపాధి పొందేందుకు సహకారాలు మెప్మా ఆధ్వర్యంలో అందిస్తాం. ఒక్కొక్క గ్రూపునకు 5 నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. వారికి తొలి విడతగా రూ.10 వేలు రుణం మంజూరు చేస్తాం. అది సకాలం లో తిరిగి చెల్లిస్తే వచ్చే సంవత్సరం అదనంగా మంజూరు చేస్తాం. అంతేకాక గ్రూపు సభ్యుల వృత్తికి తగినట్లుగా రుణాలు మంజూరు చేస్తాం. గ్రూపులుగా ఏర్పాటై స్వయం ఉపాధి పొందాలనుకునేవారు జిల్లా లోని అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో మెప్మా సిబ్బం దిని కలిసి గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# అవినీతి కంపు.. ప్రభుత్వానికి తల వంపు..!!

(మొదటి పేజీ తరువాయి)

స్టేషన్ ఏర్పాటు చేస్తామని, ఫిర్యాదులకు దిశ యాప్ అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అవినీతి అంతం చేస్తామంటూ బీరాలు పలుకుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ మూడేళ్లలో అవినీతి గుర్తుకు వచ్చింది. అవినీతి లేని పాలన అందిస్తామని ప్రకటించారు. అవినీతిని నిర్మూలిస్తే అంతకంటే ఏం కావాలి? కానీ ఏసీబీకి అవినీతిపరుల చిట్టా తెలియదా? ఏ ఏ శాఖల్లో ఏ అధికారులు లంచాలు దిగమింగు తున్నారో సమాచారం లేదా? అసలు ఆ శాఖలపై నిఘా ఉందా? లంచాలు తీసుకునే వారికి భయం కలిగేలా ఏమైనా చేస్తున్నారా? అంటే సమాధానం లేదు. ఏసీబీ అధికారులు మాత్రం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ఫిర్యాదు చేయడానికి నంబరు కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వెంటనే దాడులు చేస్తున్నామని చెబుతున్నారు. ఇంత చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తప్ప పట్టించుకోకపోతే ఏం లాభం అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**పని జరగాలంటే..**

అటు ఉమ్మడి జిల్లాలో జిల్లాలో గానీ ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా చేతి చమురు వదలకుండా పని జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరికి ముట్ట జెప్పాల్సింది వారికి ఇవ్వకపోతే పని కావడం లేదని అంటున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఈ తీరు ఎక్కువ. చిన్న పని దగ్గరి నుంచి పట్టాదారు పాసు పుస్తకాల వరకు ప్రతి దానికి ఓ రేటు. అది ఇవ్వకోపోతే సంవత్సరాలు గడిచినా పని జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. కింది నుంచి పై దాకా ప్రతి ఒక్కరి చేయి తడపాల్సిందే. వ్యవసాయ భూముల పాసు పుస్తకాలకు ఎకరానికి ఇంత అని లెక్కగట్టి తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొన్ని చోట్ల ఏసీబీ అధికారులు దాడులు చేసినపుడు పల్నాడు ప్రాంతంలో అనేక తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ కాని పాసు పుస్తకాలను గుర్తించినట్లు అప్పట్లో. సమాచారం దీనిని బట్టి ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బులు ఇస్తేనే పాసు పుస్తకాలు ఇస్తున్నారని, డబ్బు ఇచ్చుకోలేని వారి పాసు పుస్తకాలు కార్యాలయాల్లో మగ్గిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. పాఠశాల పిల్లలకు అవసరమయ్యే సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు.. ఇలా అన్నింటికీ కొంత మంది మండల రెవెన్యూ అధికారులు ధర ఇంత అని నిర్ణయించి లంచం తీసుకుం టున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.





**పర్సంటేజీ ప్రకారం..**

ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా ల్లో అవినీతికి అంతే లేదు. ఏదైనా అస్తికి సంబంధించిన క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ చేస్తే దానికి విలువలో ఇంత శాతం అంటూ తీసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. పది లక్షల విలువ చేసే భూమి కొంటే కనీసం పదివేల రూపాయల సమర్పించు కోవాల్సిందే! ఈ వ్యవహారం డాక్యుమెంటు రైటర్ల చేతుల మీదుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. వినియోగదారుల నుంచి వీరు తీసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అందజేస్తారు. దానిని సిబ్బంది అంతా పంచుకుం టున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారం చూసుకు నేందుకు రిజిస్ట్రేషన్ సిబ్బంది ప్రత్యేకంగా ఓ మనిషిని నియమిం చుకుంటు న్నారన్న అరోపణలు కూడా ఉన్నాయి. జిల్లాలో కొంతమంది సబ్ రిజిస్ట్రార్ల తీరును గమనించి ఆ శాఖ ఉన్నతాధికారులు సంవత్సర కాలంలో పలువురిని బదిలీ కూడా చేశారంటే ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేందుకు అనేకమంది రిజిస్ట్రార్లు పోటీ పడుతున్నారు. ఇందుకోసం ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున లంచాలు బుట్ట చెబుతున్నారు.

**సామాన్యుడికి వణుకే..**

న్యాయం కోసం పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కితే రక్షణ అటుంచి పోలీసుల తీరుతో సామాన్యులు వణికిపోతున్నారు. తమకు న్యాయం జరగడం లేదని పలువురు బాధితులు స్పందన కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్న దాఖలాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పలువురు బాధితులు చుట్టూ తిరిగి పనులు కాకపోవడంతో తరచూ అక్కడక్కడ ఆత్మహత్యాయత్నం చేస్తున్నారంటే పోలీసులు సామాన్యుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో తెలుస్తోంది. ఫిర్యాదును స్వీకరించేందుకు కూడా లంచాలు అడుగుతున్నారని జిల్లాలో ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఫిర్యాదు నమోదు చేయకుండా ఉండేందుకు కూడా అరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్థాయిని బట్టి లంచం వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**ప్రతి శాఖలో ఇదే తీరు..**

అవినీతి ఏ ఒక్క శాఖకో పరిమితమైందనుకుంటే పొరబాటే. ఆదాయం ఎక్కువ ఉన్న ప్రతి శాఖలో డబ్బులు దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. జనావాసాలు పెరుగుతుండటంతో ప్రతి చోట లే అవుట్లు వెలుస్తున్నాయి. వీటి అనుమతి పనులను ప్లానింగ్ విభాగం చూస్తుంది. లే అవుట్ విస్తీర్ణం చూసి, ఎకరాల చొప్పున ఇంత అని తీసుకుంటారు. పొలాలను సర్వే చేసే సర్వేయర్లది మరో లెక్క. డబ్బులను బట్టి సరిహద్దులు మారిపోతుంటాయి. వీరి తీరుతో సరిహద్దు వివాదాల్లో రెండు వర్గాల వారు సతమతమైన సందర్భాలు జిల్లాలో అనేకం ఉన్నాయి. జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పంచాయతీ కార్యదర్శి నుంచి భూమి కన్వర్షన్ చేసే రెవెన్యూ అధికారుల వరకూ పెద్ద ఎత్తున లంచాలు గుంజుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా ప్లాట్లు వేసిన వారి పై చర్యలు లేవు. ఆరోపణలు వచ్చిన చోట తనిఖీలు కూడా లేవు. జిల్లా నలుమూలలల అక్రమ ప్లాట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న నాయి. బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కూడా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కొంతమంది బ్రోకర్లు రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ తూ అక్రమ పద్ధతిలో రియల్ వ్యాపారానికి ద్వారాలు తీస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇక రవాణా శాఖలో దళారులు లేకుండా పని జరగడం దాదాపు అసాధ్యమే! ఇవన్నీ అందరికీ తెలిసి జరుగుతున్న వ్యవహారాలే! ఇలాంటి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపించాలని ప్రజానీకం కోరుతోంది. ఎక్కువ లంచాలు గుంజుతున్న ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి ఏసీబీ అధికారులు తనిఖీలు చేయాలి. అంతేకాకుండా అధికారుల ఆస్తిపాస్తులు పై కూడా సుమోటోగా స్వీకరించి దాడులు చేసి అవినీతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

## లక్ష్యాన్ని సాధించిన తర్వాత వచ్చే కిక్కే వేరు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి సపోర్ట్ అవసరం లేదని, మన మీద మనకు నమ్మకం ఉంటే అదే విజయానికి దరిచేరుస్తుందన్నారు. మన ఆలోచనలు ఎల్లప్పుడూ గొప్పగా ఉంటేనే మనం కూడా గొప్ప స్థాయికి ఎదగగలమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన గుడివాడ జూనియర్ సబ్ రిజిస్ట్రార్ వీ.మణి చైతన్య మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా వాటిని అధిగమించాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు నిజాయితీ, నమ్మకం, విశ్వాసం, చిత్తశుద్ధితో ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ.అనురాధ, నిరుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణన జాబితాపై సవరణల అర్జీలకు

# జనవరి 12 వరకు గడువు పెంపు

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్**

ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం ఆఖరి రోజు అని గతంలో ప్రకటించామని, ప్రజలకు మరింత గడువు ఇచ్చేందుకు ప్రభుత్వం జనవరి 12 వరకు పొడిగించిందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పూర్తి అయిన కుల గణన జాబితాలను 2024 డిశంబర్ 26న నగరంలోని 206 వార్డ్ సచివాలయాల నోటీసు బోర్డ్ ల్లో సందర్శనార్ధం ప్రకటీంచామని తెలిపారు. నగర ప్రజలు సర్వే రిపోర్ట్ లోని తమ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని తెలిపారు. పేర్లు లేదా సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా లేదా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా జనవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జాబితాలో తమ వివరాలను సమగ్రంగా ఉండేలా చూసుకోవచ్చని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగులసంఘం (ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ భాషా గారి మౌఖిక ఆదేశాల ప్రకారము దుగ్గిరాల యూనిట్అధ్యక్షులుఅందె బాలచంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను దుగ్గిరాల మండల రెవెన్యూ అధికారి ఐ.సునీత, మండలఅభివృద్ధి అధికారి అడిగోపుల శ్రీనివాసరావు, చేతుల మీదుగా ది.7-1-25 తేది మంగళవారం ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మండలరేవెన్యూ ఆఫీసర్ ఐ. సునీత మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషకర మన్నారు. ఈ క్యాలెండర్‌లో ప్రభుత్వ సెలవు దినాలు, ఐచ్ఛిక సెలవు దినాలు రూపొందించడం వలన ఉద్యోగులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఉద్యోగులందరూ స్నేహపూర్వకంగా సోదర భావంతో కలసిమెలసి రూపొందించుకొనుట ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, సహాధ్యక్షులు వంకదార సుబ్బారావు, ఉపాధ్యక్షులు గుంటూరుపూర్ణ ప్రసాద్, పులివర్తి చిట్టిబాబు, ఇఓపి ఆర్ డికావూరి జవహర్ లాల్ నెహ్రూ, డిప్యూటీ తహశీల్దార్ బి.కనకదుర్గ, సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. 29వ డివిజన్ భవానిపురం లో వారం రోజుల వ్యవధిలో 11 ద్విచక్ర వాహనాల దొంగతనాలు జరిగాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వీటన్నిటిపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకొని, బాధితులకు న్యాయం చేయాలని నగరంపాలెం సీఐను చరవాణి ద్వారా ఆదేశించారు. పెన్షన్లు మంజూరు చేయాలని, తమ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం చేయాలని ఎమ్మెల్యేను కోరగా, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపన్నులకు అండగా నిలుస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్దయెత్తున పేదలను ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందేజేశారు. తమకు పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందించటానికి కృషి చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందుకున్న లబ్ధిదారుల్లో బాబిత దేవి రూ.45 వేలు, షేక్ సాద్ వలి రూ 30 వేలు, గోపు భాగ్య లక్ష్మి రూ. 61028/- మొత్తం రూ.1,36,028/విలువ గల చెక్కులు అందుకున్నారు.

# జాతీయ యువజన ఉత్సవాలకు ఏఎన్ యు విద్యార్థులు

ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని విద్యార్థులు మార్చి 5వ తేదీన నోయిడా లోని అమిటీ యూనివర్సిటీలో జరిగే జాతీయ యువజన ఉత్సవ పోటీలలో పాల్గొననున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధర రావు తెలిపారు. డిసెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ యువజన ఉత్సవాల పోటీలలో విశ్వవిద్యాలయ విద్యార్థులు ఆరు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను అభినందించిన వీసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సౌత్ జోన్ స్థాయిలో వర్సిటీ పేరు ప్రతిష్టలను పెంచిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ఆ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య యస్ .మురళీమోహన్, డాక్టర్ రమీ బేగం లను అభినందించారు. యువజన ఉత్సవాలలో వర్సిటీ విద్యార్థులు స్పాట్ ఫోటోగ్రఫీ, మెహందీ, మైమ్, ఇన్ స్టాలేషన్, కార్టూనింగ్ విభాగాల్లో పతకాలు సాధించినట్లు యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను విసి గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలం తదితరులు అందజేశారు.



# నమస్తే పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి

## నగర కమిషనర్ అలీం భాషా

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టం (నమస్తే) పథకానికి మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మలమురుగు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ అలీం భాషా మంగళవారం తెలిపారు. ఈ నెల 10వ తేదీ లోగా కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మలమురుగు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయంగా కేంద్రం నమస్తే పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. భూగర్భ డ్రైనేజి శుభ్రపరుచు కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్లు, ఈ పథకంలో నమోదు కావాలని, తద్వారా నమోదైన వారికి ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా వైద్య సహాయం అందించడం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని నగర పాలకసంస్థ పరిధిలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు

## నగర కమిషనర్ అలీం భాషా

**మంగళగిరి టౌన్ , మేజర్ న్యూస్:**

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ అలీం భాషా అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన అడిషనల్ కమిషనర్ కె.శకుంతలా దేవి, ఆలయ ఈవో ఎ కోటిరెడ్డి తో కలిసి నృసింహ స్వామి ఆలయం ప్రాంగణం లో చేపట్టిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేలాదిమంది భక్తులు దర్శించుకోనున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహన రాకపోకల మార్గాల ఏర్పాటు, పార్కింగ్, ప్రసాదాల పంపిణీ, వైద్య శిబిరం ఏర్పాటు, తాగునీరు పంపిణీల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. ఉత్తర ద్వారంలో స్వామి వార్లను భక్తులు సజావుగా దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలన్నారు. దేవస్థానం ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ రమేష్, ఇంజనీరింగ్, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె నాలుగవ రోజుకు చేరిక



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు జెవి రాఘవులు, వివి.జవహర్ లాల్ ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణలు అన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. క్లాప్ ఆటో డ్రైవర్లు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, నెలకు వేతనం రూ. 24, 500 చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక సార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో సమ్మెకు పోవాల్సిన పరిస్థితి వచ్చిందని, క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, మున్సిపల్ యూనియన్ నాయకులు పి.పూర్ణచంద్రరావు, యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఆర్ కృష్ణ, వై శివ, పి.శ్రీనివాసరావు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా శ్రమ పడితే సాధించలేనిది లేదు

## కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ.వి నారాయణ

**గుంటూరు మేజర్ న్యూస్ :**

నేటి విద్యార్థులు, యువత నేడు లభ్యమవుతున్న వనరుల్ని ఉపయోగించుకొని ప్రణాళికాబద్ధంగా శ్రమ పడి, విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని... ఆదివారం ఉదయం కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులను స్మరిస్తూ నిర్వహించిన" విద్యావకాశాలు- ఉద్యోగాల సాధన" అనే అంశంపై నిర్వహించిన విద్యా ఉద్యోగ అవకాశాల స్ఫూర్తిదాయక సదస్సులో వివిధ రంగాలలో నిపుణులైన పలువురు వక్తలు ఉద్బోధించారు.సమావేశానికి వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత ఉన్నతాధికారి వై. సత్యనారాయణ సారథ్యం వహించారు. తొలుత కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు ,చైర్మన్ డాక్టర్ ఈ.వి నారాయణ మాట్లాడుతూ తాము చదువుకునే రోజులలో గైడ్ చేసిన వారుఎవరు లేరని, అవకాశాలను తాము తెలుసుకునేసరికే వయస్సు మించి పోయిందన్నారు. నామమాత్ర ఫీజులతో, అత్యాధునిక ప్రమాణాలతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. యువత అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సదస్సులో ఆన్లైన్ ద్వారా వర్చువల్ గా ప్రసంగించిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి బి.అనిత మాట్లాడుతూ నేటి యువతకు విషయపరిజ్ఞానం, సంభాషణ చాతుర్యంతో పాటు మంచి భవిష్యత్తు ప్రణాళిక ఉండాలన్నారు. వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత ఉన్నతాధికారి వై.సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో మొట్ట



మొదట మహిళా టీచర్ సావిత్రి పూలేనని ,ఆమెను టీచర్ గా చేసిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఇద్దరు నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. సదస్సులో డాక్టర్ నారాయణ, ప్రసాద మూర్తి తదితరులు ప్రసంగించారు. సదస్సు ప్రారంభంలో అతిథులు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో గౌడ జన సేవా సమితి సభ్యులు పామర్తి సాంబశివరావు, జల్లెడ శ్రీనివాసరావు, వాకా రాంగోపాల్ గౌడ్, బెల్లంకొండ సదాశివ గౌడ్, డాక్టర్ టి.సేవ కుమార్ ,డాక్టర్ కృష్ణ, కంచర్ల యాలాద్రి, అధిక సంఖ్యలో పోటీ పరీక్షల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంధన పరిశ్రమలో అనేక అవకాశాలు ఉన్నాయి

## వి వి ఐ టి లో నిందన రంగంలో అవకాశాలపై సదస్సు

## గ్యాస్ టర్బైన్స్ డాక్టర్ గిరిధర్ కుమార్ దీన్నే





**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

సాంకేతిక పురోగమనాలు ప్రపంచ పర్యావరణ ఆందోళన కారణంగా ఇంధనరంగం గణనీయమైన మార్పులకు లోనవుతుందని ఫలితంగా ఇంధన పరిశ్రమలో అనేక అవకాశాలు ఉన్నాయని సీమెన్స్ ఎనర్జీ ఇండస్ట్రియల్ టర్బో ఇండియా లిమిటెడ్ ఇంజనీరింగ్ డా. గిరిధర్ కుమార్ దీన్నే అన్నారు. మంగళ వారం వి వి ఐ టి కళాశాలలో పరిశ్రమ అవసరాలకు అను గుణంగా విద్యార్థుల్లో నైపుణ్యా లను పెంపొందించేందుకు పరి శ్రమలు, విద్యా సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడిన ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఇంధన రంగంలో అవకాశాలపైసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరిధర్ మాట్లాడుతూ సాంప్రదాయ సాంప్రయేతర శక్తి అన్వేషణ వెలికితీత, శుద్ధి, ఇంధన సరఫరా నిల్వ అంశాలను వివరించి గ్యాస్ టర్బైన్ వ్యవస్థ నిర్వహణలో విస్తృత అవకాశాలను ఉన్నాయని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జున్ రెడ్డి డైరెక్టర్ నవీన్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పి శ్రీనివాసరావు, ఈ ఈ ఈ విభాగాధిపతి డాక్టర్ ఏవి. నగేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి : పేట కాంగ్రెస్ నాయకులు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్:**

రాజ్యాంగ రూపశిల్పికి క్షమాపణ చెప్పమని హెూమ్ మంత్రి అమిత్ షాను డిమాండ్ చేస్తూ తీర్మానం చేయాలని మున్సిపల్ చైర్మన్ రఫానీని, కౌన్సిలర్లను కోరిన పేట కాంగ్రెస్ నాయకులు. భారత దేశ ఆత్మ అయిన రాజ్యాంగాన్ని ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా రూపొందించిన బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతూ తీర్మానించాలని చిలకలూరిపేట పురపాలక సంఘ చైర్మన్, కౌన్సిలర్లకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. అంబేద్కర్‌ని అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. వివిధ మతాలు కులాల సంస్కృతులు సాంప్రదాయాల సమ్మేళన మైన భారతదేశం ఐక్యంగా ముందుకు సాగడానికి కారణమైన అద్భుత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌కి దక్కుతుందని అన్నారు. అమిత్ షా పలుమార్లు పార్లమెంటు సభ్యునిగా, కేంద్రమంత్రిగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవిని స్వీకరించి నేడు అది మరచిపోయి అవమానకర రీతిలో వ్యాఖ్యానించడం కేంద్ర మంత్రి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. చిలకలూరిపేట పురపాలక సంఘం అంబేద్కర్ కి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా క్షమాపణ చెప్పమని కోరుతూ తీర్మానించి ఆదర్శప్రాయంగా నిలవాలని చైర్మన్ రఫానీకి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ కౌన్సిలర్లు అందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. ప్రసన్న నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ న్యాయవాది ఎప్పాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం నాయకులు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు ఉప్పాల బాబు కోపూరు రాజా చల్లా శ్రీనివాసరావు కే. మల్లికార్జున రావు సి.కె.పి ఖాసిం షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ అధ్యక్షులుగా సౌటుపల్లి చిన్నబాబు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :**

పట్టణములోని సీపీఐ కార్యాలయంలో జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ (ఏఐవైఎఫ్) అఖిల భారత యువజన సమాఖ్య నియోజకవర్గ మహాసభ జరిగింది. అధ్యక్షులుగా సౌటుపల్లి చిన్నబాబు, కార్యదర్శిగా కె.మల్లికార్జున్, పట్టణ కన్వీనర్‌గా బి.రాంబాబు నాయక్‌తో పాటు 11 మంది ఏరియా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అఖిలభారత యువజన సమాఖ్య బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి రంగాలపై ప్రభుత్వం



అవలంబిస్తున్న విధానాలపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రజాసంఘాల నాయకులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# "నవోదయ"మోడల్ గ్రాండ్ టెస్ట్ కు విశేష స్పందన

**• 800 మంది విద్యార్థులు హాజరు • విజేతలకు బహుమతులు ప్రధానం**

వినుకొండ మేజర్ న్యూస్ :

శ్రీ సాయి మధుర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన నవోదయ మోడల్ గ్రాండ్ టెస్టు విశేష స్పందన లభించిందని ఆ స్కూల్ డైరెక్టర్లు కావూరి సాయి కుమార్, ఆవులమంద బ్రహ్మయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రాండ్ టెస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. 5వ తరగతి విభాగంలో చల్లా వెంకటనరేంద్రారెడ్డి, శ్యామల మధులత, బి.ఉదయ్ కుమార్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారని, అదేవిధంగా8వ తరగతి విభాగంలో జి.హేమంత్ సాయి, ఎన్.భాను గణేష్, ఎ.శైలేష్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.2,000/-లు, రెండవ బహుమతిగా రూ.1500/-లు మూడవ బహుమతిగా రూ.1000/-లుతోపాటు 3, 4,6,7









తరగతులవిద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.1000/- లు, ద్వితీయ బహుమతిగా రూ.500/-లు నగదు బహుమతులు ప్రోత్సాహకాలుగా అందించినట్లు వెల్లడించారు. వీటితోపాటు 14 మంది విద్యార్థులకు రూ.500/-లు చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందించామని తెలిపారు. మొత్తంగా నవోదయ మోడల్ గ్రాండ్ టెస్టును ఉచితంగా నిర్వహించి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయటమేకాక రూ.25వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులు అందజేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను నవోదయ వంటి పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిపేందుకు శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. తమ పాఠశాలలో నిర్వహించిన మోడల్ పరీక్షలో విజేతలతోపాటు, విజయవంతానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, అతిథులకు ఈ సందర్భంగా ఘన సన్మానం చేసినట్లు పేర్కొన్నారు.

# సీఐకి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**

నిబద్ధత, ఉద్యోగం పట్ల అంకితభావం కలిగిన అధికారి తన పని తాను కచ్చితంగా నిర్వర్తిస్తే ఎలా ఉంటుందో చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు ని చూస్తే తెలుస్తుంది. పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన ప్రతిఒక్కరిని ధనిక, పేద అని తేడా లేకుండా సమానంగా చూస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలో ఎల్లప్పుడు శాంతిభద్రతలకు కృషిచేస్తూనే గంజాయి, పేకాట, చోరీలు వంటి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడేవారిని ఎప్పటికి అప్పుడు పట్టుకుంటూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. అందులో భాగంగానే ఈ నెల 5వ తేదీ ఉదయం నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో కాట్రు రోశయ్య అనే వ్యక్తికి సంబంధించిన ద్విచక్రవాహనం చోరీకి గురిఅవగా కేవలం 8 గంటల్లోనే బండిని స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదు చేసింది కేవలం ఒక సాధారణమైన వ్యక్తి, అయిన సరే వెంటనే నాదెండ్ల, ఎడ్లపాడు పోలీసులను అలర్ట్ చేసిన సిఐ సుబ్బనాయుడు, ఎస్సైలు పుల్లారావు, బాలకృష్ణ ఆధ్వర్యంలో రెండు బృందాలను ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టి కేవలం 8 గంటల్లోనే యడ్లపాడు గ్రామంలో ద్విచక్రవాహనాన్ని స్వాధీనం పరుచుకుని బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా మాజీ



మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రధాన అనుచరుడు, పార్టీ సీనియర్ నాయకులు కంచెర్ల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తెల్లంపల్లి అచ్చయ్య సిఐ సుబ్బనాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నిస్వార్ధంతో విధులు నిర్వర్తిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటున్న వైనాన్ని వారు కొనియాడారు.

# సీపీఐ జెండాల ఆవిష్కరణ

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :**

ఆనాటి నుంచి నేటి వరకు పేదల పక్షాన నిలబడి పోరాటం చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని ఆ పార్టీ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెంలో పార్టీ నాయకులు చంద్రా కొండలరావు, నాదెండ్ల మండల ఎండుగం పాలెం గ్రామంలో పర్వతనేని లక్ష్మాధికారిల ఆధ్వర్యంలో సీపీఐ పతకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా అనేక ఉద్యమాలకు



నాయకత్వం వహించి వివిధ ప్రాంతాల్లో అణగారిన వర్గాలకు అండగా ఉంటూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అనేక ఉద్యమాలు చేసి, లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. మనువాదులు ధ్వంసం చేయాలని చూస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కుల మతాల పేరుతో దేశ ప్రజల మధ్య చిచ్చు రేపే మత విద్వేషాలకు వ్యతిరేకంగా సీపీఐ అనేక దశాబ్దాలుగా పోరాడుతోందని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చినబాబు, మల్లిఖార్జునరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

### - రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ టోల్ ప్లాజా వద్ద మంగళవారం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రూరల్ ఎస్ఐ వెంకట్ వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెంట్ ధరించడం వల్ల ప్రాణాలను రక్షించుకోవచ్చు నని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ధూళిపాళ్ల



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

విద్యుత్ శాఖ అధికారి నిర్లక్ష్యంతో బలైన ఉద్యోగి కుటుంబానికి సాయం అందేలా ధూళిపాళ్ల కృషి చేసినట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 19వ,తేదీన విద్యుత్ శాఖ అధికారి నిర్లక్ష్యంతో ఆ శాఖలో ఉద్యోగం చేస్తున్న మండల పరిధిలోని వెంకట కృష్ణాపురం గ్రామానికి చెందిన అడుసుమిల్లి రాజేష్ అధికారి ఆదేశాలతో విద్యుత్ సరఫరాలు అంతరాయాన్ని రిపేర్ చేస్తున్న తరుణంలో కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. విద్యుత్ అధికారి విద్యుత్తు లైన్ క్లియరెన్స్ లేకుండా పని ఆదేశాలు ఇవ్వడంతో ఘటన జరిగినట్లు తెలుసుకున్న టిడిపి నాయకులు మృతుని కుటుంబానికి అండగా పోరాటం చేసిన్యాయం జరిగేందుకు కృషి చేశారని తెలిపారు. రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని నేడు వివిధ క్లెయిమ్స్ ద్వారా విద్యుత్ శాఖ నుండి బాధిత కుటుంబానికి రూ. 16 లక్షలు లబ్ధి చేకూర్చారు. లబ్ధి చేకూర్చిన బాధ్యత కుటుంబానికి పార్టీ నాయకులతో కలిసి చెక్కు ద్వారా సాయాన్ని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ చేతుల మీదుగా అందజేసి, కారుణ్య నియామకానికి కుటుంబ సభ్యులలో ఒకరిని ఉద్యోగం ఇచ్చేందుకు కూడా సిఫార్సు జారీ చేసి ఉద్యోగం ఇప్పించేందుకు కృషిచేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపి తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

జనసేన నాయకులు జొన్న రాజేష్, టీడీపి నాయకులు గాదె వినయ్ ఆధ్వర్యంలో మంగళగిరి –తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి దేవుడు మాన్యం గ్రౌండ్లో తాడేపల్లి సూపర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏ విధంగా కలిసి ముందుకు వెళుతుందనేదానికి ఈ టోర్నమెంట్ ఒక నిదర్శనమని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏ సదుద్దేశంతో ఏర్పడిందో దానికి అనుగుణంగానే పరిపాలన జరుగుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు అందరూ సమన్వయంతో ముందుకు వెళుతున్నారని అన్నారు. అక్కడక్కడ ప్రభుత్వం సరిగా పనిచేయట్లేదు అనేది కేవలము ప్రతిపక్ష పార్టీల ఆరోపణ మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను రానున్న రోజుల్లో తప్పకుండా అమలుపరుస్తామని అన్నారు. జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, గంజి చిరంజీవి టాస్ వేసి మొదటి రెండు మ్యాచ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కూటమి బలం పెంచే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కూటమి నేతలు జొన్న రాజేష్, గాదె వినయ్ లను అభినందించారు. ఓడిపోయున వారు నిరుత్సాహ పడకుండా సామర్థ్యం పెంచుకొని మరొక టోర్నమెంట్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. మొదటిరోజు మొత్తం అయిదు మ్యాచ్ లు జరగగా మొదటి మ్యాచ్ శ్రీకృష్ణ సీసీ ఉండవల్లి, రెండవ మ్యాచ్ శ్రీకృష్ణ సీసీ పెనుమాక,మూడవ మ్యాచ్ తాడేపల్లి తండర్, నాలుగవ మ్యాచ్ న్యూఫ్యాక్టరీ సీసీ, అయిదవ మ్యాచ్ మణిపాల్ రాక్స్ విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ సీనియర్ నాయకులు అంబటి తిరుపతిరావు,జనసేన సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు,తాడేపల్లి మండల కార్యదర్శి చాముండేశ్వరి దేవి, 19 వ వార్డ్ అధ్యక్షులు కాసమని దినేష్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, టీడీపి నాయకులు తోట సాంబశివరావు,జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు,యర్రంశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### పెదకాకాని సిఐ.టిపి. నారాయణస్వామి



**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని పెదకాకాని సిఐ. టిపి. నారాయణస్వామి వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. మండలం కేంద్రమైన పెదకాకాని పోలీస్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్పై అవగాహన కార్యక్రమం కలిగించి వాహన దారులు తప్పక హెల్మెట్ తెలిపారు. మంగళవారం ఆయన వాహన దారులతో మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను వాళ్లకు తెలియజేస్తూ తప్పక ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెంట్ ధరించడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని వారికి సూచించారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలం పరిధిలోని శృంగారపురం, పెదపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పైర్లను పరిశీలించి మొక్కజొన్న పంటలు, కాండంతో పురుగుని గమనించడం జరిగిందన్నారు.కాండం తలుసు పురుగు నివారణకు ఏమామిక్టి.న్, బెంజోయిట్ వేప నూనె కలిపి స్ప్రే చేసినట్లయితే పురుగు నశించిపోతుందని వ్యవసాయ అధికారి పి .శిరీష వివరించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు పురుగు నివారణకు బ్రహ్మాస్త్రం స్ప్రే చేసినట్లయితే పురుగు నివారణ చేయవచ్చునని వివరించారు.యూరియా డిఏ. బదులు ద్రవ జీవామృతాన్ని లేదా ఘన జీవామృతం మొక్కలకు అందించినట్లయితే నేలగొల్ల పారి పైరుకు బాగుంటుందని ఐ సి ఆర్ సి అధికారులు రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ,.రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 12 నుండి 15 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో జిఎంసి సంక్రాంతి సంబరాలు

### నగర ప్రముఖులతో సంబరాల నిర్వహణ కమిటి ఏర్పాటు

### 7 నుండి ఎన్టీఆర్ స్టేడియంలో ముందస్తు రిజిస్ట్రేషన్లకు ఏర్పాట్లు

### 15న విజేతలకు బహుమతులు ప్రదానం

### కమిషనర్ శ్రీనివాసులు , ఎంఎల్ఏ మాధవి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 12 నుండి 15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా, తెలుగు సంప్రదాయాలను నేటి తరానికి తెలియచేసేలా ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంస్థల సహకారంతో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ ఎంఎల్ఏ గల్లా మాధవితో కలిసి బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో సంక్రాంతి సంబరాల బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నూతన ఏడాది గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో 4 రోజుల పాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నా మన్నారు. సంబరాల్లో ప్రతి అంశానికి తగిన సమయంతో షెడ్యూల్ తో బ్రోచర్ ఉందన్నారు. తంబోలా, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ పోటీల్లో పాల్గొనే వారు మంగళవారం సాయంత్రం నుండి ఎన్టీఆర్ స్టేడియంలో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఎంఎల్ఏ



మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఆంధ్రుల అతి పెద్ద పండుగని, దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలు సంక్రాంతికి స్వంత ప్రాంతాలకు వస్తుంటారన్నారు. సాంప్రదాయ పద్దతులను నేటి తరానికి తెలిపేలా వేడుకలు ఉంటాయని, సంబరాల్లో నిర్వహించే పోటీల్లో విజేతలకు 15వ తేదీ బహుమతులు అందిస్తామన్నారు. మీడియా మిత్రులకు కూడా క్రికెట్, షటిల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

**సంబరాల వివరాలు :**

12 వ తేదీ ఉదయం 9 నుండి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు (ఆడవాళ్లకు మాత్రమే), మెహంది (ఆడవాళ్లకు, పిల్లలకు).13 వ తేదీ ఉదయం 6 నుండి 11 గంటల వరకు విఐపిలకు పూర్ణకుంభ స్వాగతం, సన్నాయి మేళం, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసులు, ఫుడ్ స్టాల్స్ ప్రారంభం, భోగి పళ్ళు, టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, సాయంత్రం 5 నుండి 10 గంటల వరకు తంబోలా, సాంప్రదాయ వస్త్ర పోటీలు(మహిళలు, చిన్న పిల్లలు), చెక్క భజన, కూచిపూడి, ఫోక్ డ్యాన్స్, వాహనాలు డీ డ్యాన్స్ జరుగుతాయి. 14వ తేదీ ఉదయం 7 నుండి 10 గంటల వరకు గంగిరెద్దుల విన్యాసాలు, ఎద్దుల ప్రదర్శన, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, కర్రసాము, సాయంత్రం 4 నుండి 10 గంటల వరకు కోలాటం, స్టార్ మ్యూజికల్ నైట్, కాంతార యాక్ట్, జగలర్స్, ఎక్స్ ట్రా స్కిట్.. 15వ తేదీ సాయంత్రం 3:30 నందు 10:30 గంటల వరకు గాలి పటాలు ఎగుర వేయుట, ఫ్యూజన్ డ్యాన్స్, ప్రాసమణి గారి ప్రోగ్రాం, మ్యాజిక్ షో (ఇల్ యుజన్ షో), క్లాసికల్ డ్యాన్స్, ఫోక్ డ్యాన్స్, వాసవి ఆర్కెస్ట్రా జరుగుతాయి. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, కార్పొరేటర్లు ఈ.వరప్రసాద్, వి.శ్రీరామ్ ప్రసాద్, స్టేడియం మాజీ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, లాల్ వజీర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది - ఏ డి ఏ శ్రీకృష్ణదేవరాయలు

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండలంలోని చెన్నాయపాలెం, రేగులగడ్డ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.శ్రీ కృష్ణదేవరాయలు, సహాయ వ్యవసాయ సంచాలకులు, పిడుగురాళ్ల మాట్లాడుతూ ప్రత్తి, మరియు మిరప పంటలను పరిశీలించి రైతులకు వివిధ యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు నివృత్తి చేశారు. అదేవిధంగా మిరప పంటలో నీలిరంగు మరియు పసుపు రంగు జిగురు అట్టలను మిరప తోటల్లో అమర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు యం. గోపి,సి. హెచ్ . వంశీ, యం.నరసయ్య మాజీ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య ,గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బతికుండగానే రికార్డుల్లో చనిపోయనట్లుగా నమోదు, పింఛను నిలిపివేత

**వినుకొండ మేజర్ న్యూస్**

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిసి న్యాయం చేయాలని కోరిన బాధితురాలు పల్నాడు జిల్లా వినుకొండలో దారుణం వెలుగు చూసింది. నిక్షేపంగా బతికి ఉన్న మహిళను చనిపోయినట్లుగా చూపించడం, బీమా డబ్బులు చెల్లించడం, అనంతరం పింఛను నిలిపివేయడం ముక్కున వేలేసుకునేలా చేసింది. తాను జీవించే ఉన్న నెలలుగా పింఛను రాక, అవస్థలు



భరించలేక బాధిత మహిళ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయుల్ని ఆశ్రయించడంలో వైకాపా ప్రభుత్వంలో జరిగిన విషయం బయటకు వచ్చింది. వివరాల్లోకి వెళితే వినుకొండ పట్టణం, సీతయ్య నగర్, వల్లపు శేషమ్మ 15 ఏళ్లుగా వితంతు పింఛను తీసుకుంటు న్నారు. పింఛనుడబ్బే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. కానీ 2023 అక్టోబర్ నుంచి ఆమెకు కష్టాలు మొదలయ్యాయి. అదే నెలలో బతికున్న శేషమ్మను చనిపోయినట్లుగా రికార్డుల్లో నమో దు అయింది. ప్రమాద బీమా పేరిట నామినీ ఖాతాలో డబ్బులు కూడా జమ చేశారు. తర్వాతి నెల నుంచి ఆమె పింఛను ఆగిపోయింది. అప్పట్నుంచి బాధిత మహిళ కన్నీటి పర్యంతం అవుతూ ఎంతమందితో కష్టం చెప్పుకున్నా పట్టించుకున్నవారు లేక పోయారు. చివరకు ఇటీవలే బాధిత మహిళ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయుల్ని ఆశ్రయించడంతో వినుకొండ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆమె చనిపోయినట్లుగా నమోదు కావడం, ప్రమాద బీమా జమ అన్నింటిపై విచారణ జరిపించాలని ఆదేశించారు. శేషమ్మకు న్యాయం చేయాలని, పింఛను పునరుద్ధరించాలని సూచించారు. ఈ మేరకు జీవీ ఆంజనేయుల్ని కలసిన బాధిత మహిళ శేషమ్మ చేసిన సాయానికి కృతజ్ఞ తలు తెలిపారు. తనలా మరెవరీ అన్యాయం జరగకుండా చూడాలని వేడుకున్నారు.

## మిరప తోటల పరిశీలన : ఉద్యాన అధికారి మోహన్

**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని గంగి రెడ్డి పాలెం, మాచవరం, ఆకురాజుపల్లి గ్రామములలో ఉన్న మిరప తోటలను ఉద్యాన అధికారి, పిడుగురాళ్ల, వై. మోహన్ మిరప పంటలను పరిశీలించి ప్రస్తుత పరిస్థితుల లో మిరప పూత మరియు పింద, కాయ దశల్లో ఉన్నది. ప్రస్తుతం మిరపలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సలహాలు సూచించారు.

**తామర పురుగు నష్టపరిచే విధానము :** తల్లి, పిల్ల పురుగులు ఆకు అడుగు భాగాన గుంపులుగా చేరి రసం పీల్చి నష్టాన్ని కలుగుచేస్తాయి. దీని వల్ల ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకు అంచులు పైకి ముడుచుకు పోతాయి.

**నివారణ చర్యలు :** సామూహికంగా నీలి మరియు పసుపు రంగు అట్టలను పొలంలో ఎకరమునకు 20 చొప్పున అక్కడక్కడా అమర్చి పురుగు ఉధృతిని గమనించాలి. అజాడిరక్టిన్ 10,000 పిపియం 2.మి.లీ. మరియు 0.5 గ్రా. సర్ఫ్ లేదా ట్రైటాన్ 100% ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. జీవశిలీంద్రనాశినులైన బవేరియా బసియానా 5గ్రా. వర్టిసిలియమ్ లేకాని 5గ్రా. మరియు పంచగావ్య 30 మి.లీ.లను లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.

**తెల్లనల్లి :** ఈ పురుగుల ఉధృతి వాతావరణం చల్లగా ఉన్నపుడు అంటే అక్టోబరు నుండి డిసెంబరు వరకు ఎక్కువగా వుంటుంది. ఆకు అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు వెనుకకు ముడుచుకుపోయి తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. మొక్కల ఆకులు గిడసబారి, కాడలు పొడవుగా సాగి పెళుసుగా మారి చివరకు రాలిపోతాయి. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది యం.నరసయ్య, యం.కరుణ కుమారి, యస్.కే అన్వర్ భాషా, యారసి నరేంద్ర బుల్లి బాబు,వడ్లమూడి వెంకట్రావు,గ్రామ నాయకులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# చలికి... చున్నీలే దిక్కు..

**పాలు, గుడ్డు కనపడితే ఒట్టు.**
**అధ్వానంగా బాలికల వసతిగృహం.**
**బాలికల సంక్షేమంపై అధికారులు స్పందించాలి.**
**బాలికల ఆశ్రమాన్ని సందర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు చిట్టా,తదితరులు.**



**సత్తెనపల్లి, రూరల్ మేజర్ న్యూస్:**

అద్దాలు పగిలిపోయిన కిటికీలు, చలికి దుప్పట్లు లేక చున్నీలే కప్పుకుంటున్న బాలికలు..., తలుపులు లేని స్నానాల గదులు, కనిపించని గుడ్డు, పాలు..వెరసి అధ్వానంగా బాలికల ఆశ్రమం. మంగళవారం పట్టణంలోని వెంగళ్ రెడ్డి నగర్‌లో ఉన్న బాలికల ఆశ్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో కనిపించిన దృశ్యాలు నాయకులను కలచివేసింది. ఈ సందర్భంగా చిట్టా మాట్లాడుతూ "మన ఇంట్లో ఆడపిల్లలనైతే ఇలాగే చూసుకుంటామా" అంటూ అధికారులను దుయ్యబట్టారు. గత 50 రోజుల క్రితం ఇదే ఆశ్రమాన్ని పరిశీలించామని, అప్పటికీ ఇప్పటికీ వసతుల కల్పనలో, మెనూ అమలు చేయడంలో ఎలాంటి మార్పు లేదని, అధ్వాన్న స్థితి నుంచి మెరుగు పడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గతంలోనే జిల్లా ఉన్నతాధికారులకు, స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ దృష్టికి మీడియా ద్వారా తీసుకెళ్లామన్నారు.



ఆడపిల్లల స్నానాలు గదులకు తలుపులు లేకపోవడం ఏంటని ఇది దారుణం అన్నారు. దుప్పట్లు లేకపోవడంతో చలికా లంలో పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మెనూలో పాలు, గ్రుడ్డు అందించాలని ఉన్న విద్యార్థులకు అందటం లేదన్నారు. చద్ది అన్నాన్ని పులిహోర చేసి పెడుతున్నారని, పూరీలు బయట నుంచి తెప్పిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. హాస్టల్లో ఉన్న ఇబ్బందులు పిల్లలు నాయకులు దృష్టికి తీసుకురావడంతో వారు స్పందించి మా వంతు సహాయం అందిస్తామన్నారు. అయితే ముందుగా ప్రభుత్వం స్పందించి హాస్టల్ పని తీరును మెరుగుపరచకపోతే వైయస్సార్సీపి చర్యలు తీసుకుంటుందన్నారు. ఆయనతోపాటు, కౌన్సిలర్ లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు..


## పెద్దల ఆశయాల సాధనే లక్ష్యంగా కందిమళ్ల తిరుపతిరాయుడి ప్రస్థానం

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :**

తరాలు మారినా పాత తరం స్ఫూర్తిని కొనసాగించటం. ప్రజల కోసం, వారి బాగు కోసం తరాలుగా పెద్దతరం బాధ్యతను భుజాన్న వేసుకొని ఆచరించటం, ప్రజల్లో మేమకమై జీవించటం కొందరికే సాధ్యం. ఇటువంటి వారిలో చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన కందిమళ్ల తిరుపతిరాయుడు ఒకరు. నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారంలో తమను నమ్మిన వారి కోసం సంపదనుసైతం తృణప్రాయంగా భావించిన కుటుంబం. ఒకప్పుడు వారి కుటుంబ సభ్యులు చిలకలూరిపేట నియోజకవర్గానికి శాసన సభ్యులుగా పనిచేశారు. నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి కోసం తపించారు. సద్గుణాలే మన వెంట వచ్చేసంపద,కొండంత జ్ఞానంకన్నా కాసింత ఆచరణ మిన్న ... అన్న సూక్తిని విశ్వసిస్తూ పెద్దల త్యాగాలను కొనసాగిస్తూ, వారి బాటలో పయణిస్తున్నారు కందిమళ్ల తిరుపతి రాయుడు. ప్రస్తుతం తెలుగు యువత పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

**రాజకీయాలు ప్రజా సేవ కోసమే..**

రాజకీయాలు ప్రజలకు విస్తృతంగా సేవ చేయటానికే అని తిరుపతిరాయుడు కుటుంబ సభ్యులు బలంగా విశ్వసిస్తారు. అందుకే వారు రాజకీయాల్లో ప్రవేశించారు. ఇందులో భాగగానే ఇంటగెలిచి రచ్చగెలవాలన్న కాంక్షతోనే చిలకలూరిపేట మురికిపూడి గ్రామంలో వీరి కుటుంబసభ్యులు 50 సంవత్సరాల పాటు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేవారు. గ్రామానికి మొదటి తరం సర్పంచులుగా కందిమళ్ల బుచ్చయ్య తండ్రి తిరుపతిరాయుడు వారి కుటుంబ సభ్యులే వ్యవహించారు. మురికిగ్రామ సమగ్రాభివృద్ది ప్రభుత్వ సాయంతో ఆధారపడకుండా సొంత నిధులు వెచ్చించి మరీ అభివృద్ధి చేశారు. విద్య, వైద్యం, ఆరోగ్యం,( గుడి, బడి, ఆస్పత్రి) దేవాలయాలు ఇలా గ్రామంలో అన్ని వసతులు సమకూర్చారు. సొంతనిధులతోనే 1950 సంవత్సరం నుంచి గ్రామంలో ఉన్నత పాఠశాల, దానికి అనుబంధంగా ఎస్సీ బాలురవసతి గృహం, పశువులకు ఆసుపత్రి భవనం, పోస్టాఫీసు, గ్రంథాలయం, సొసైటీ భవనం, రక్షిత మంచినీటి పథకం, రోడ్లు, మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. తిరుపతి రాయుడు తాత కందిమళ్ల బుచ్చయ్య1967లోనే చిలకలూరిపేట ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం అదే కుటుంబానికి చెందిన డాక్టర్ కందిమళ్ల జయమ్మ 1989లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.



వీరి హయాంలో చిలకలూరిపేట నియోజకవర్గం అనేక విధాలుగా అభివృద్ధి చెందింది. నాడు బుచ్చయ్య హయాంలో



చిలకలూరిపేటకు రక్షిత మంచినీటి పథకం, విద్యుత్ అందుబాటులోకి వచ్చే, అనంతరం జయమ్మ పరిపాలన కాలంలో మరిన్ని వసతులు సమకూరాయి.

**టీడీపీ విజయానికి కృషి...**

కందిమళ్ల తిరుపతిరాయుడు 2004లో టీడీపీలో చేరినప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లోనూ క్రియాశీలక పాత్ర పోషించారు. సర్పంచ్, ఎంపీటీసీ, సార్వత్రిక ఎన్నికల్లోనూ తన సొంత నిధులు వెచ్చించి టీడీపీ విజయానికి కృషి చేసేవారు. నియోజకవర్గ ప్రజలతో ఉన్న సంబంధాలను వినియోగించుకొని గెలుపుకు వ్యూహాలు రచించటం, టీడీపీ విజయానికి అహర్నిశలు పనిచేయటం తిరుపతిరాయుడి వ్యక్తిత్వం. ఈ క్రమంలోనే పలువురితో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. జనసేన పార్టీ యువనాయకులు మండలనేని చరణ్‌తేజ, సోదరుడు సాయినాథ్, వారి తండ్రి సుబ్బారావులతో ఉన్న సంబంధాలతో, వారి బంధు వర్గం, కుటుంబ సభ్యులతో సన్నిహిత సంబంధాలతోపాటు నియోజకవర్గంలో ఉన్న పరిచయాలతో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గెలుపులో కీలక పాత్ర పోషించారు. కందిమళ్ల వంశీకుల సేవలను తిరుపతి రాయుడు కొనసాగిస్తున్నారు. గ్రామంలో అనుమతించిన క్వారీ వల్ల సాగునీరు కలుషితమౌతుందని, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందని రైతుల తరుపున ఆందోళన నిర్వహిస్తున్నారు. ప్రజలతో మమేకమౌతూ, రైతుల సమస్య లపై అవగాహన ఉన్న కందిమళ్ల తిరుపతి రాయుడుకు చిలకలూరిపేట మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమించాలని నియోజకవర్గ రైతాంగం కోరుతున్నారు. ఆయనకు పదవి లభిస్తే రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని వారు భావిస్తున్నారు.

# ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యం చేస్తే ఉద్యమిస్తాం

## పథకం యథాతథంగా కొనసాగేలా చూడాలి
## మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, నెట్‌వర్క్ ఆస్పత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించడంలో ఉదాసీనంగా వ్యవహరించడం తగదని మాజీ మంత్రి విడదల రజిని ఆక్షేపించారు. గుంటూరులోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆమె,పేద ప్రజలు అనారోగ్యం పాలైతే మానవతా దృక్పథంతో ఆదుకోవాలే తప్ప ట్రస్ట్ మోడల్‌లో ఉన్న ఆరోగ్యశ్రీని హైబ్రిడ్ మోడల్‌లోకి మార్చడం తగదని తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రెస్‌మీట్‌లో విడదల రజిని మాట్లాడుతూ అది సంక్షేమ పథకం కాదు.. పేదల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవని లాంటి పథకం ఆరోగ్యశ్రీ. అనారోగ్యంతో బాధ పడుతూ, వైద్యం కోసం అప్పుల పాలవుతున్న పేదలను ఆదుకునేందుకు తెచ్చిన ఒక గొప్ప పథకం. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఒక సంక్షేమ పథకంగా చూడలేం. దివంగత వైఎస్సార్ మానవత్వంతో రూపొందించిన ఆ కార్యక్రమాన్ని ఆయన తనయుడు వైఎస్ జగన్ గారు మరింత ముందుకు తీసుకెళ్లారన్నారు. తండ్రీ తనయులిద్దరూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిదే అన్నట్లు భావించి, మానవతా దృక్పథంతో ఆలోచించి పని చేశారు.

**ఆరోగ్యశ్రీలో జగన్ విప్లవాత్మక మార్పులు :**

2019లో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి ఆరోగ్యశ్రీలో కేవలం 1,059 ప్రొసీజర్లనే అనుమతించారు. కానీ, జగన్‌గారు ఆరోగ్యశ్రీ ప్రొసీజర్లను 3257కు పెంచారు. 919 నెట్‌వర్క్ ఆస్పత్రులను 2300కు పెంచారు. రూ.1000 ఖర్చు దాటిన ప్రతి వైద్యాన్ని పథకంలో చేర్చారు. పథకంలో కవరేజ్‌ను రూ.25 లక్షల వరకు పెంచారు. పథకంలో అర్హతకు వార్షికాదాయ పరిమితిని రూ.5 లక్షలకు పెంచడంతో, రాష్ట్రంలోని దాదాపు 1.5 కోట్ల కుటుంబాల్లో 95 శాతం ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చాయి. ఇవన్నీ ఆరోగ్యశ్రీలో జగన్‌గారు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు. కోవిడ్‌ను కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి దానికి సంబంధించి దాదాపు 10 ప్రొసీజర్లను పథకంలో అనుమతించిన గొప్ప మనసు జగన్‌గారిది. 2019లో చంద్రబాబు దిగిపోతూ, ఆరోగ్యశ్రీ కింద నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.632 కోట్లు బకాయి పెట్టిపోతే ఆ మొత్తం కూడా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం చెల్లించింది. వైద్యం కోసం ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో, జగన్‌గారు ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆ స్థాయిలో తీర్చిదిద్ది అమలు చేశారు. 6 నెలల్లోనే ఆరోగ్యశ్రీ నిర్వీర్యం: చేశానన్నారు, కానీ, టీడీపీ కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఏకంగా రూ.3 వేల కోట్లు బకాయి పెట్టడంతో, అవన్నీ వైద్యాన్ని నిలిపేశాయి. మరోవైపు హైబ్రిడ్ విధానంలో పథకాన్ని అమలు చేస్తామంటూ, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే పని మొదలు పెట్టారు. ఇది నిరుపేద రోగులకు శాపంగా మారనుంది. గత మా ప్రభుత్వంలో ఐదేళ్లలో ఆరోగ్యశ్రీ ట్రస్టు కింద చేసిన ఖర్చు దాదాపు రూ.13,500 కోట్లు కాగా, 2014%-%19 మధ్య అందు కోసం టీడీపీ ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.5,100 కోట్లు మాత్రమే అన్నారు

**హైబ్రిడ్ మోడల్‌తో ప్రజలకు నష్టం:**

గత తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 95 శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీ పథకం కిందికి రాగా, దాదాపు 90 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ ట్రస్టు మోడల్ కింద సేవలందించడం జరిగింది. కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి పథకాన్ని అప్పగించాలని చూడటం అత్యంత దుర్మార్గం. లాభాపేక్షతో పని చేసే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆరోగ్యశ్రీ ట్రస్టు పనులు అప్పగిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఎలా నమ్మగలం?. ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకం కాదు. గతంలో మహారాష్ట్ర, కేరళలో ఇలాగే హైబ్రిడ్ మోడల్‌ను ప్రయత్నించి విఫలం కావడంతో మళ్లీ ట్రస్టు మోడల్‌లోకి వచ్చిన ఉదాహరణలుంటే.. వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా ప్రభుత్వం ఆ విధానం అమలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి?. ఆపరేషన్ తర్వాత, వైద్యులు సూచించినంత కాలం విశ్రాంతి సమయంలో రోగికి రోజుకు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.5 వేలు చెల్లిస్తూ, మా ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్య ఆసరాను కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం నిలిపేసింది. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని సమీక్షించి ఆరోగ్యశ్రీలో హైబ్రిడ్ విధానానికి స్వస్తి చెప్పి, ట్రస్టు మోడల్‌నే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఇలాగే ఉదాసీనంగా వ్యవహరిస్తే ప్రజల పక్షాన వైయస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి విడదల రజిని హెచ్చరించారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# విజ్ఞాన్స్ యూనివర్సిటీ - నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్‌ల మధ్య అవగాహన ఒప్పందం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ %-% హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐపీహెచ్‌ఎం)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, జాయింట్ డైరక్టర్ డాక్టర్ విధు కేపీలతో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఎన్‌ఈపీ 2020లో పొందుపరిచిన మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీస్ (ఎమ్‌ఈఆర్‌యూ) కాన్సెప్ట్‌ను, అకడమిక్ ప్రోగ్రామ్స్‌ను, కరిక్యులమ్ డిజైన్‌ను చేస్తామన్నారు. అంతేకాకుండా ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్, పేటెంట్స్, ప్రాజెక్టలు, ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టలను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సింపోసిసమ్స్, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ%-%అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఎన్‌ఐపీహెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాస్టర్స్, పీహెచ్‌డీలు పూర్తి చేయడానికి కావలసిన సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ డెరక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
సంక్రాంతి శుభాకాంక్షలు..
సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
వి.వెంకట్‌రెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 8019199991
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
రాజ్‌కుమార్ – పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987